జెండా ఊపి రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

ప్రజల ఆరోగ్య పరిరక్షణకే 2కే రన్

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ, డిసెంబర్ 3 : ప్రజల ఆరోగ్య పరిరక్షణకు 2కే రన్ ఎంత ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ప్రజా పాలన .. ప్రజా విజయోత్సవాల సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సీహెచ్ రఘు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ స్టేడియం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 2 కే రన్ నిర్వహించారు. ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణపై అవగాహనకు 2కే రన్ నిర్వహించినట్లు చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు జిల్లాలో మరిన్ని నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాలన్నారు. అనంతరం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే, కలెక్టర్ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అలాగే 65 మంది పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ ఉచ్చులు బిగిస్తే కఠిన చర్యలు

భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

కృష్ణకాలనీ, డిసెంబర్ 3 : పంట రక్షణ నెపంతో పొలాల చుట్టూ విద్యుత్ వైర్లు అమర్చితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్‌ఖరే హెచ్చరించారు. మంగళవారం విద్యుత్ ఉచ్చులు, ప్రమాదాలపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ ఉచ్చులతో మనుషులు, జంతువులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. కొందరు పంట రక్షణకు, మరికొందరు వన్య ప్రాణులను వేటాడేందుకు కరెంట్ తీగలను ఉచ్చులుగా అమర్చుతున్నారన్నారు. దీంతో గతంలో కాటారం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా కానిస్టేబుల్ ఆడే ప్రవీణ్ చనిపోయారని, నాలుగు రోజుల క్రితం భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామ శివారులో మేకల రవి చనిపోయారన్నారు. జిల్లాలో ఇటువంటి ఘటనలు జరిగిన నేపథ్యంలో రైతులు పంట రక్షణ కోసం కరెంటు ఉచ్చులు ఏర్పాటు చేయకుండా, ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలన్నారు. కరెంటు వైర్లతో ఉచ్చులు అమర్చితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

ములుగురూరల్/వెంకటాపూర్, డిసెంబర్ 3 : అటవీ ప్రాంతం నుంచి ఎడ్ల బండ్లలో అక్రమంగా తరలిస్తున్న బిల్లుడు కలపను పట్టుకున్నట్లు ఎఫ్ఆర్వో డోలి శంకర్ తెలిపారు. మంగళవారం కలపను రేంజ్ కార్యాలయానికి తరలించి వివరాలను వెల్లడించారు. వెంకటాపూర్ మండలం బండ్లపాడు గ్రామ శివారులో ఐదు ఎడ్లబండ్లు బిల్లుడు దుంగలతో వస్తుండగా ఉదయం పట్టుకున్నామని తెలిపారు. ఎడ్ల బండ్లను స్వాధీనం చేసుకొని, భూపాలపల్లి జిల్లా గోరుకొత్తపల్లి మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన కాల్వపల్లి రజాకర్, బొమ్మ రాజు, వెండికొండ రమేశ్, వయ్యం లచ్చుమల్లు, మంద శంకర్ అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా భూపాలపల్లి జిల్లా దూదేకులపల్లి అటవీ ప్రాంతం నుంచి ఈ దుంగలను తీసుకువస్తున్నట్లు తెలిపారన్నారు. పట్టుకున్న దుంగలు రూ.లక్షా50 వేలు ఉంటుందన్నారు. ఇవి 100యేళ్ల నాటి చెట్లుగా గుర్తించినట్లు వివరించారు. నిందితులపై కేసు నమోదు చేసి 5ఎడ్లబండ్లను, 10దుక్కి టెద్దులను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ దాడుల్లో డీఆర్వో యాకూబ్‌జానీ, బీట్ ఆఫీసర్లు రజిత, రమేశ్, హనుమంతు, శివశంకర్, రాజేశ్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుకున్న దుంగలతో ఎఫ్ఆర్వో శంకర్

CHANGE OF NAME

★I, **MOHAMMED HANEEFUDDIN S/o MOHAMMED MUNEERUDDIN** (New Name) H.No: 16-11-451/44, Chinthal, Warangal, Warangal Dist. TG, Changed my name from **MOHAMMAD HANEEFUDDIN S/o MUNEERUDDIN** to **MOHAMMED HANEEFUDDIN S/o MOHAMMED MUNEERUDDIN** for all purpose.

NTW-000

CHANGE OF NAME

I, **BOKKA LAXMI** W/o **BOKKA KRISHNA @ CHILUMULA RAJESWARI D/o CHILUMULA NARSAIAH** R/o H.No. 10-113/8, Vill: Palakurthy, Mdl: Palakurthy, Jangaon Dist TG, There fore above said both names **BOKKA LAXMI** and **CHILUMULA RAJESWARI** bearing to me only and I am One and same person.

CHANGE OF NAME

★I, **NALLATHEEGALA MANASWINI W/o NALLATHEEGALA RAGHUNATH** H.No: 7-1-364/15, Padmakshi Colony, Hanamkonda, Hanumakonda Dist. Pin-506001. TG, Here by declare that. Changed my name from **CHAPARTHY KAVITHA D/o CHAPARTHY KANKAIAH** to **NALLATHEEGALA MANASWINI W/o NALLATHEEGALA RAGHUNATH** for all purpose.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777961

WARANGAL
9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అవినీతి రహిత సమాజానికి పాటుపడాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

ములుగులో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దివాకర, అధికారులు

కృష్ణకాలనీ, డిసెంబర్ 3 : అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మంగళవారం తన చాంబర్‌లో 'అవినీతిని నిర్మూలిద్దాం – దేశాన్ని అభివృద్ధి చేద్దాం' నినాదంతో అవినీతి నిరోధక శాఖ రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. లంచం ఇవ్వొద్దని, ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. అవినీతి నిర్మూలనలో భాగంగా 3వ తేదీ నుంచి వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 1064 తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ 9154388989, 040-23251555, వాట్సప్ నంబర్ 94404461 06, వరంగల్ రేంజ్ 9154388912, 0870-2577510కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, అవినీతి, నిరోధక శాఖ సీఐ రాజు, డీఆర్డీవో నరేశ్, అవినాశ్, విజయ భాస్కర్, సంజీవరావు, శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

పీసీ అండ్ పీఎన్డీటీ చట్టం పటిష్టంగా అమలు చేయాలి

పీసీ అండ్ పీఎన్డీటీ చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి మాట్లాడారు. అజాంనగర్, కాళేశ్వరం, చిట్యాల, మహాముత్తారంలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నందని, ఆ ప్రాంతాల్లో అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల టీములను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే కేంద్రాలపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి గురువారం పీహెచ్‌సీల్లో అమ్మ కోసం కార్యక్రమం చేపట్టాలని, జీరో నుంచి సంవత్సరం వరకు ఆరోగ్య సంరక్షణపై తల్లి, పిల్లలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సూచించారు. భూపాలపల్లిలో 3, కాటారంలో 3, వెలిశాలలో 1 మాతృ మరణంపై సమీక్ష చేశారు. గర్భం నిర్ధారణ జరిగిన నాటి నుంచి ఆశా నుంచి వైద్యాధికారి వరకు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. డీఎంహెచ్‌వో మధుసూదన్, ఏఎస్పీ కిషన్, ప్రోగ్రాం అధికారులు ఉమాదేవి, శ్రీదేవి, మారి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సదానందం పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలన పోస్టర్ల ఆవిష్కరణ

ములుగురూరల్ : ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగినట్లయితే ఏసీబీ అధికారులకు సమాచారం అందించే విధంగా రూపొందించిన అవినీతి నిర్మూలన పోస్టర్లను బుధవారం కలెక్టర్ టీఎస్ దివాకర తన కార్యాలయంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి ఆవిష్కరించారు. ఈ నెల 3నుంచి 9వ తేదీ వరకు అవినీతి నిరోధక వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064 లేదా వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారి 9154388 912కు సమాచారం అందించాలని తెలిపారు. ఏసీబీ సీఐ రాజు, డీజీఆర్వో రఫిక్, ప్రసాద్ పాల్గొన్నారు.

ములుగు రూరల్ : విజేతగా నిలిచిన దివ్యాంగ విద్యార్థికి బహుమతిని అందజేస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

చిట్యాల/ మల్హర్/ టేకుమట్ల/ పలిమెల/మొగుళ్లపల్లి, ములుగురూరల్/గోవిందరావుపేట/వాజేడు/ఏటూరు నాగారం/మంగపేట/వెంకటాపూర్, డిసెంబర్ 3 : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో దివ్యాంగు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆయా మండలాల ఎంఈవోలు బహుమతులు అందజేశారు.

బాధితుడితో మాట్లాడుతున్న ఎస్పీ శబరీశ్

మానవత్వం చాటుకున్న ఎస్పీ

గాయపడిన క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలింపు

ఏటూరునాగారం, డిసెంబర్ 3 : రోడ్డు ప్రమాద క్షతగాత్రుడిని ఎస్పీ శబరీష్ ఆదుకుని వెంటనే వైద్యశాలకు పంపించిన సంఘటన మండలంలోని చిన్నబోయినపల్లిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన హరీశ్ అనే వ్యక్తి ములుగుకు వెళ్లి ద్విచక్ర వాహనంపై ఏటూరునాగారం వస్తున్న క్రమంలో చిన్నబోయినపల్లిలో రోడ్డు ఉన్న కుక్కలు అడ్డువచ్చాయి. దీంతో హరీశ్ అదుపుతప్పి కింద పడిపోయాడు. ఇదే సమయంలో వాజేడు మండల కేంద్రానికి విధి నిర్వహణ నిమిత్తం వచ్చి ములుగు వెళ్తున్న ఎస్పీ శబరీష్ తన వాహనాన్ని ప్రమాద సంఘటన వద్ద నిలిపి కిందికి దిగాడు. వెంటనే హరీశ్‌ను పరామర్శించారు. మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలకు పంపించే విధంగా ఏర్పాట్లు చేశారు. సకాలంలో ఎస్పీ స్పందించి మానవత్వం చాటుకున్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

మహాముత్తారం, డిసెంబర్ 3 : వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని డీఎంహెచ్‌వో మధుసూదన్ అన్నారు. మంగళవారం ఆయన మండలకేంద్రంలోని పీహెచ్‌సీని సందర్శించి రికార్డు లను పరిశీలించారు. పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన ఆశ డే కార్యక్రమంలో పాల్గొని, వైద్య సేవలపై సూచనలు చేశారు. అనంతరం బోర్లగూడెం హెల్త్ వెల్‌నెస్ సెంటర్(సబ్ సెంటర్)ను పరిశీలించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి సందీప్, డీపీవో చిరంజీవి, డిస్ట్రిక్ట్ ఎపిడామాలోజిస్టు భాస్కానాయక్, డీడీఎం మధుబాబు, సీహెచ్‌వో విద్యాసాగర్, సూపర్‌వైజర్స్ హేమలత, రమాదేవి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన అవసరం

మంగపేట, డిసెంబర్ 3 : అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని మంగపేట డీఆర్వో కోటేశ్వర్‌రావు సూచించారు. మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం విద్యార్థినులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం ఇదే అంశంపై వారికి వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కృషి, పట్టుదలతోనే విజయం

మహదేవపూర్, డిసెంబర్ 3 : కృషి ,పట్టుదలతో ఎంతటి విజయాన్ని అయినా సాధించవచ్చని మహదేవపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం బండం రాజిరెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలల్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోటీలు నిర్వహించిన ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు సరిత, తిరుపతిరెడ్డి, మండల ఫిజియోథెరపిస్టు జగదీశ్, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, మడక మధు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలపై చార్జిషీట్ విడుదల

చార్జిషీట్‌ను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

ములుగురూరల్, డిసెంబర్ 3 : కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరు గ్యారెంటీలపై బీజేపీ నాయకులు మంగళవారం చార్జి షీట్ విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి చార్జిషిట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 66హామీలు, 420 ఉప హామీలు అమలు చేస్తామని ఇప్పటి వరకు చేయలేదని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు కాకుండానే ప్రజాపాలన విజయోత్సవాల పేరున పెద్ద ఎత్తున సంబురాలు చేస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. హామీల అమలుకు బీజేపీ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా బుధ, గురువారాల్లో నియోజకవర్గంలో బైక్ ర్యాలీ లు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. నేడు ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, 5వ తేదీన తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాల్లో ఈ బైక్ ర్యాలీ ఉంటుందని తెలిపారు. రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు అజ్మీరా కృష్ణవేణి నాయక్, నాయకులు రవీంద్రాచారి, నరేశ్, రవీందర్‌రెడ్డి, జవహర్‌లాల్, స్వరూప, సుధాకర్‌రెడ్డి, ఓమ్రా, బుచ్చయ్య, నాగరాజు, వెంకన్న, శ్రీనివాస్, సత్యం, సాంబశివరెడ్డి, హరీశ్, కుమార్, శరతరఘు, వెంకన్న పాల్గొన్నారు.

సీఆర్‌టీ నోటిఫికేషన్ రద్దు చేయాలి

నోటిఫికేషన్ ప్రతులను దహనం చేసిన తుడుం దెబ్బ నాయకులు

ఏటూరునాగారం, డిసెంబర్ 3 : ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పని చేసేందుకు విడుదల చేసిన సీఆర్‌టీ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని ఆదివాసీ సంఘాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. అనంతరం నిర్వహించిన సమావేశాల్లో తుడుందెబ్బ సంఘాల రాష్ట్ర నాయకులు పొడెం బాబు, కబ్బాక శ్రావణ్‌కుమార్, పులిశె బాలకృష్ణ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో అనేక మంది సీఆర్‌టీలు పనిచేస్తుండగా ఖాళీలు లేవని, సబ్జెక్టు పోస్టులు ఖాళీ లేవంటూ 15యేళ్లుగా పనిచేసిన వారిని తొలగించారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి గతంలో తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఐటీడీఏ వద్ద నిరసన వ్యక్తం చేసి సీఆర్‌టీ నోటిఫికేషన్ ప్రతులను దహనం చేశారు. వెంటనే రద్దు చేయకుంటే ఈనెల 9న ఆదివాసీ నిరుద్యోగులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్ధన్, నాయకులు సోలం సురేశ్, ఆగబోయిన సాయికుమార్, కోరం నాగేశ్వర్‌రావు, రాజు, పొడెం శోభన్, కొప్పుల రవి, గవిడి నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ములుగురూరల్, డిసెంబర్ 3 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం(కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ గౌడ్ అన్నారు. కేజీకేఎస్ ఆధ్వర్యంలో బుధవారం గీత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఎల్‌ఆర్ గార్డెన్ జిల్లా మహాసభలను నిర్వహించగా వెంకటరమణ పాల్గొని మాట్లాడారు. గీత కార్మికులకు సేఫ్టీ మోకులను అందజేయాలని అన్నారు. ఏజెన్సీలో కల్లు గీత సొసైటీలను పునరుద్ధరించాలని అన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, నాయకులు రాజేందర్, రామస్వామి, శ్రీనివాస్, కుమార్, అశోక్, సత్యనారాయణ, సారయ్య, శ్రీ ధర్, రాజమౌళి, శ్రీనివాస్, అశోక్, రమేశ్, సురేందర్, శంకర్, లచ్చులు, మల్లేశ్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం : కాంటాల కోసం చూస్తున్న రైతులు

గోవిందరావుపేటలో ధాన్యం రాశులపై పరదాలు కప్పిన రైతులు

రైతుల్లో తుఫాన్ టెన్షన్

కాంటా కోసం ధాన్యం రైతుల ఎదురు చూపులు

ఏటూరునాగారం/గోవిందరావుపేట, డిసెంబర్ 3 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం కోసం రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో సరైన మాయిశ్చరైజ్ రాకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రంలోని ఆవరణలోనే ధాన్యం ఆరబోసి తిరగతోడుతున్నారు. అవసరమైన మాయిశ్చరైజ్ వస్తుందనుకుంటే సోమవారం రాత్రి కురిసిన వర్షంతో తేమశాతం పెరిగిందంటున్నారు. వాతావరణం చల్లగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురిస్తే కల్లాల్లో ఆరబోసిన ధాన్యం పరిస్థితి ఏంటని రైతులు వాపోతున్నారు. అధికారులు వెంటనే కేంద్రంలో ఉన్న ధాన్యం తూకం వేసి లోడింగ్ చేసే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు. ఇదే క్రమంలో బీపీటీ సన్నరకం ధాన్యం పెద్ద మొత్తంలో దిగుబడి తగ్గింది. గతంలో ఎకరానికి 30నుంచి 35బస్తాల దిగుబడి రాగా కేవలం 20నుంచి 25బస్తాల దిగుబడి రావడంతో రైతులకు పెట్టుబడి ఎల్లక తలలు పట్టుకుంటున్నారు. కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారు.

ఇసుక క్వారీల్లో విజిలెన్స్ బృందం తనిఖీ

కాళేశ్వరం, డిసెంబర్ 3 : కాళేశ్వరం పరిధిలో ఉన్న ఇసుక క్వారీలను రాష్ట్ర విజిలెన్స్ బృందం మంగళవారం తనిఖీ చేసింది. పుస్కుపల్లి (పలుగుల), మద్దులపల్లి క్వారీల్లోకి వెళ్లి లోడింగ్, రికార్డులను పరిశీలించారు. కాళేశ్వరంలో ఉన్న ప్రాజెక్టు కార్యాలయం లో ఉన్న పలు రికార్డులను తనిఖీ చేశారు. వారివెంట పీవో శ్రీరాము లు, సిబ్బంది ఉన్నారు. అలాగే మద్దులపల్లి క్వారీ నుంచి వస్తున్న ఇసు క లారీ కాళేశ్వరం వద్దకు రాగానే ఒక్కసారిగా బోల్తా పడింది. డ్రైవర్ కు స్వల్పగాయాలు కాగా, అందులోని ఇసుక మొత్తం కిందపోయింది.

భయంతోనే విద్యార్థినికి అస్వస్థత

జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత

విద్యార్థినినులతో మాట్లాడుతున్న ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత

కాటారం, డిసెంబర్ 3 : మండలకేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఎలాంటి సమస్య లేదని, సిబ్బందిలో ఒకరికి దేవర తూలడంతోనే భయాందోళనకు గురై విద్యార్థిని వైష్ణవిక అస్వస్థత పాలైందని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత అన్నారు. మంగళవారం ఆమె వసతి గృహాన్ని సందర్శించి ఆవరణ, వంట గది, విద్యార్థినుల రూమ్‌లను పరిశీలించారు. అనంతరం విద్యార్థిని వైష్ణవిక అస్వస్థతకు గల కారణాలపై విచారణ చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిబ్బందిలో ఒకరు రాత్రి సమయంలో దేవర తూలుతూ వింతగా ప్రవర్తించడంతో విద్యార్థులు భయాందోళనలకు గురయ్యారన్నారు. ఇది చూసిన విద్యార్థిని భయపడి అస్వస్థతకు గురైందన్నారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యంగా ఉందని, ఆమె తల్లిదండ్రులతో కూడా మాట్లాడినట్లు చెప్పారు. అవసరమైతే ఎలాంటి చికిత్స అయినా అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వసతి గృహంలో విద్యార్థినులకు పీహెచ్‌సీ డాక్టర్ మౌనికతో వైద్య పరీక్షలు చేయించామని కేవలం సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు తప్ప ఎలాంటి సమస్యలు లేవన్నారు. తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ సంఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ ఆమెను కోరారు. అలాగే వసతి గృహాన్ని సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ మంగళవారం రాత్రి తనిఖీ చేశారు. హాస్టల్‌లో వసతిసౌకర్యాలు, భోజనం అందిస్తున్న తీరును పరిశీలించారు. ఇటీవల హాస్టల్లో జరిగిన సంఘటనలపై విద్యార్థులు, హెచ్‌డబ్ల్యూవోను ఆరా తీశారు. కారణమైన వాచ్‌ఉమన్‌ను హాస్టల్‌కు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి సునీతను ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం, ఇతర వసతి సౌకర్యాలు కల్పించాలని వార్డెన్ భవానీని ఆదేశించారు.

కాగడాలతో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

శ్రీకాంతాచారి ప్రాణత్యాగం మరువలేనిది

తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి

కృష్ణకాలనీ, డిసెంబర్ 3 : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతా చారి ప్రాణత్యాగం మరువలేని దని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి అన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ జాగృతి, టీజేఎస్ఎఫ్ నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి పొడవునా కాగడాల ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చీకటి గణేశ్, నాయకులు తాళ్లపల్లి సందీప్ గౌడ్, బొడ్డు సాయికుమార్, మేకల ప్రశాంత్, రాజ్‌కుమార్, పొక్కురి శ్రీనాథ్, ఆదిత్య, సంజు, ప్రణీత్, మహేశ్‌గౌడ్, మాడ అభినాశ్‌రెడ్డి, గుంటి సుగుణాకర్, టోనీ, చందు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సింగరేణి జీఎం

కలెక్టర్‌కు మొక్క అందిస్తున్న సింగరేణి జీఎం

ములుగురూరల్ , డిసెంబర్ 3 : సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం ములుగులో కలెక్టర్ టీఎస్ దివాకరను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు జీఎం కలెక్టర్‌కు పూల మొక్క అందించారు. ములుగు జిల్లాలో సింరేణి గనులను విస్తరించేందుకు భూ సేకరణపై ఆయన కలెక్టర్‌తో చర్చించారు. ఆయన వెంట జీఎం ఎస్‌వో రవీంద్ర, పర్యావరణ అధికారి పోచమ ల్లు, ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్, ఏరియా అధికార ప్రతినిధి మారుతి ఉన్నారు.

మట్టినింపే పనులు పరిశీలించిన టీఏ

వాజేడు, డిసెంబర్ 3 : మండలంలోని మొరుమూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నర్సరీలో మొక్కలు పెంపకం పనులు చేపట్టారు. ఇందులో భాగంగా ఉపాధికూలీలు చేపట్టిన మట్టినింపే పనులను టెక్నికల్ అసిస్టెంట్ కారం సర్వేశ్వరరావు పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేశారు. ఒక్కో జీపీలో 6500 మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గొంది రా